


కార్యకర్తలకు కెటిఆర్ దిశా నిర్దేశం

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 26 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

# అట్టహాసంగా బండి సంజయ్ నామినేషన్

## పాల్గొన్న గుజరాత్ సిఎం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి





**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** గడీల వారసులు కావాల్నో.. గరీబోళ్ల బిడ్డ కావాల్నో గుండె మీద చేయి వేసుకుని ఓటేయాలని కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ వందల కోట్లు ఉన్నోళ్లని, కానీ తనకు కోట్ల ఆస్తులు లేవని, ప్రజల కోసం కొట్లాడిన.. వందల కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎస్సారార్ డిగ్రీ కాలేజీ వద్ద వేలాది మంది కార్యకర్తల మధ్య బండి సంజయ్ ప్రసంగించారు. దేశాన్ని ప్రపంచంలో నంబర్‌వన్‌గా నిలిపేందుకు అహర్నిషలు పనిచేస్తున్న మోడీకి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపిఎల్) టీంలో బిజెపికి మోడీ కెప్టెన్ అని, తామంతా సభ్యులుగా వస్తున్నామని, మరి కాంగ్రెస్ టీంకు కెప్టెన్ ఎవరు? కెప్టెన్ లేకుండా బరిలో దిగుతున్న టీంను పట్టించుకునేదెవరు? అని బండి సెటైర్ వేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కెసిఆర్ నాణేనికి బొమ్మా బొరుసు లాంటి వారన్నారు. మోదీని మళ్లీ ప్రధానిగా చేసే అవకాశం కోసం కరీంనగర్‌లోని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారన్నారు. భారత్‌ను నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు కృషి చేస్తున్న మోదీకి మద్దతివ్వాలని కోరుతున్నానన్నారు. నన్ను గెలిపిస్తే నేను మోదీకి ఓటేస్తా.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీకి ఓటేస్తారు.. ఎవరు కావాలో తేల్చుకోవాలన్నారు. నేను పక్కా లోకల్ అని, ప్రజల కోసం నిరంతరం కొట్లాడే వ్యక్తినన్నారు. లాఠీదెబ్బలు తిన్నానని, వందలాది కేసులు పెట్టినా అండగా నిలిచానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్ర మంతా తిరిగి ఎన్నికల ప్రచారం చేయాలని బండి సంజయ్‌ను కోరుతున్నానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ దొందు దొందేన్నానరు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలన్నారు. కెసిఆర్ ఏ మొఖం పెట్టుకుని ఓట్లడుతున్నావని ప్రశ్నించారు. గుజరాత్ సీఎం భూపేంద్రభాయి పటేల్ మాట్లాడుతూ గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభస్థానం బిజెపి ఏకగ్రీవంగా గెలుచుకుందని, ఇంకా 399 సీట్లలో బిజెపిని గెలిపించాలన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధించి మరోసారి మోదీని ప్రధాని కానున్నారని తెలిపారు.

## సిఎంఆర్ రైస్ సరఫరా ప్రక్రియను పూర్తిచేయాలి



### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయిలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సిఎంఆర్ సరఫరా,ధాన్యం కొనుగోళ్ల పై సంబంధిత శాఖల అధిదకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కష్ట మిల్లింగ్ రైస్(సీఎంఆర్) సరఫరాను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.గత వారం రోజులుగా మిల్లింగ్ ప్రక్రియను చేపట్టని మిల్లుల నుండి ధాన్యాన్ని వేరే మిల్లులకు బదిలీ చేయాలని సూచించారు.మిల్లర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు చేపటాలని ఆదేశించారు.సీఎంఆర్ సరఫరాలో రాష్ట్రస్థాయిలో జిల్లా స్థానం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.మిల్లుల వారీగా ధాన్యం నిల్వలు,మిల్లింగ్,గిడ్డంగులకు పంపిన లోడ్‌ల వివరాల రిపోర్టులను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు.మిల్లింగ్‌కు సంబంధించిన డాటాను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అన్నారు.అలాగే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దత్తు ధరకే ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని,కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,డీఎస్ఓ నందిత,డీఎం సివిల్ సప్లయిస్ శ్రీకళ,డీసీఓ నర్సయ్య,జిల్లా మార్కెటింగ్ ఏడీ అశ్వాక్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా కృషి

### ఎన్నికల సాధారణ పరిశీలకుడు రాజేంద్ర విజయ్



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** పార్లమెంట్ ఎన్నికలు 2024లో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున జిల్లాలో పూర్తి స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు అయ్యేలా కృషి చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ అన్నారు. గురువారం జిల్లాలోని సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఫాతిమా కాన్వెంట్ పాఠశాల, కాగజ్ నగర్ మండలంలోని పట్టుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు ఎస్పి. ప్రభాకర్ రావు, కాగజ్ నగర్ డివిస్పి కరుణాకర్, రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్, తహసిల్దార్ కిరణ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరగనున్న పోలింగ్ కార్యక్రమంలో అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలను ప్రభావితం చేసే అంశాల తరలింపును నియంత్రించే విధంగా ప్రత్యేక బృందాల ద్వారా పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కొరకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టడంతో పాటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ కోసం కెరమెరి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో పంపిణీ కేంద్రం, రిసెప్షన్, సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కోసం కాగజ్ నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలు, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ బాలికల కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ జైపూర్ :** జైపూర్ మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ గురువారం నాడు మండలంలోని ఇందారం, పవనూరు తదితర గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో మంచినీటి సరఫరాపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు జరిగే పని ప్రదేశాలలో కూలీలకు వడ దెబ్బ తగలకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రజలు ఉపాధి హామీ పనులకు ఉదయం, సాయంత్రం సమయాలలో వెళ్లి పనులు చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా ఆయా గ్రామాల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** గర్భిణులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకుని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని కాగజ్ నగర్ సిడిపిఒ సురేఖ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణంలోని సాయి స్వస్థ ఉచిత ఆరోగ్య కేంద్రంలో వంకులం గ్రామానికి చెందిన గర్భిణి మహిళ కామేటి చెలియ సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సురేఖ మాట్లాడుతూ శరీరానికి తగినంత వ్యాయామం, విశ్రాంతి అవసరం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ మంది గర్భిణీ స్త్రీలలో రక్తహీనత కనిపిస్తుందని, దానికనుగుణంగా ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలన్నారు. గర్భిణీ మహిళలకు సలహాలు చేశారు. అనంతరం సద్గురు శ్రీ మధుసూదన్ సాయి తరపున రాగి పౌడర్ పాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య సక్కేరి, సరోజినీ దేవి, యమున, జ్యోతి, లత, నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు, మల్లేశం, లక్ష్మ ణ్, శివ శంకర్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థికి ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో ఏఎస్పీ,కాంతిలాల్ పాటిల్(ఐపీఎస్) పోలీసు కానిస్టేబుల్ గాబైంసా పోలీస్ టౌన్ స్టేసన్ నందు విధులు నిర్వహిస్తున్న.జి.అంబాదాస్ కూతురు అయిన జి.సృజన ఇంటర్మీడియట్ ఫలితాలలో జి.సృజన బైపిసి నుండు మొదటి సంవత్సర ఫలితాలలో మొత్తం 440 మార్కులకు గానూ 437 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందున తన కార్యాలయయులో సృజనను ఘనముగా సన్మానించి నగదు ప్రోత్సహాకం అందించారు.సృజన ప్రస్తుతము శ్రీ చైతన్య జునియర్ కాలేజ్,మియాపూర్ యందు చదువుతుంది.రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం గర్వకారణము అని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ వారి తండ్రి అంబదాస్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో బైంసా టౌన్ సీఐ రాజారెడ్డి,టౌన్ ఎస్.ఐలు షరీఫ్,గౌస్,అమోస్ నారాయణ్ సింఘ్ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే, జిల్లా ఎస్పి సురేష్, అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలపైన ఏమైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే చరవాణి నెం. 85238 76384 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఆదిలాబాద్ లోని పెన్ గంగా తిథిగృహంలో మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు నేరుగా కలవవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు



సూచనలు, సలహాలు చేశారు. స్వీప్ యాక్టివిటీస్‌లో భాగంగా ఓటరు అవగాహనా కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వద్ద జిల్లా ఎన్నికల అధికారితో కలిసి ఫోటో దిగారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రె వెన్యూ దాసరి వేణు, స్థానిక తహశీల్దార్ దేష్పాండే సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**ప్రజాపక్షం /కాగజ్ నగర్ రూరల్ :** ఫర్టిలైజర్ దుకాణాలలో డీలర్లు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని పలు ఎరువుల, విత్తన, పురుగు మందుల దుకాణాలని తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులను విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రశీదులను ఇవ్వాలని సూచించారు. డీలర్లు విధిగా లైసెన్స్ రెమ్యునల్ చేసుకోవాలని, డీలర్లు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్స్ స్టాక్స్ పివొఎస్ మిషన్ గోడౌన్ లో సమానంగా ఉండాలని సూచించారు. డీలర్లు బిల్ బుక్స్, స్టాక్ రిజిష్టర్స్ (అటాస్టెడ్) సంతకాలు చేయించుకోవాలని తెలిపారు. రైతులకు నాణ్య



మైన విత్తనాలు విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్స్ రద్దుచేసి పిడియాక్ట్ క్రింద శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు ఎప్పటికప్పుడు తమ వద్ద ఉన్న స్టాక్ ని నోటిస్ బోర్డుపై ఉంచాలని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు దిగుబడి చేసుకున్న, ఏదైనా అనుమానం ఉన్న స్టాక్ ఉంటే వెంటనే వ్యవసాయ అధికారికిగాని పోలీస్ సిబ్బందికి గానీ తెలపాలని అన్నారు. ఆయన వెంట కాగజ్ నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డీలర్లు ఉన్నారు.

## అట్టహాసంగా ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్

**ప్రజాపక్షం / నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ పరిధిలోని సాధన ఎక్సలెన్సియా పాఠశాలలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్, ఉమ్మడి అదిలాబాద్ డిస్టిక్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ 2024 ప్రారంభించారు. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, సాధన గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మెన్ పెంచాల శ్రీధర్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో హ్యాండ్ బాల్ క్రీడను అభివృద్ధి చేసేలాగా కృషి చేస్తామన్నారు. మూడు రోజులు జరిగే ఈ పోటీలకు వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తి తో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఇండియన్ టీం హ్యాండ్ బాల్ కోచ్ కన్వీనర్ బొడ్డు విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ తుండ్ల శ్రీనివాస్, గుడెం సత్యనారాయణ



స్వామి దేవాలయం డైరెక్టర్ భూపతి మధుకర్, అడ్వకేట్ దామోదర్ లాల్ బంగ్, వసుధ హాస్పిటల్ డైరెక్టర్ రామన్న, సాధన గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అడ్వైజర్ పెంచాల వేణు, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాంబమూర్తి, మారయ్య, సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ పెంచాల సంధ్య, సాధన ఎక్సలెన్సియా పాఠశాల ప్రిన్సిపాల్ రాంపురం నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పున్నం శ్రీనివాస్, ప్రేమ్ సాయి, సీనియర్ క్రీడాకారులు గడ్డం సాయికుమార్, వంశీకృష్ణ , శివాజీ సైనిక్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ శీలం సాయికుమార్, తెలంగాణ ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు, రాష్ట్ర వ్యాప్తంగా 300మందికి పైగా హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎంపిగా ఆత్రం సుగుణను గెలిపించాలి

**ప్రజపక్షం/జైనూర్ :** మే 13 న జరిగే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను ఎంపిగా గెలిపించాలని మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్ అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణను అత్యధిక మెజారిటీతో గెలుపొందాలంటే మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ వైస్ ఎంపిపి షేక్ రషీద్ అన్నారు. గురువారం మండలంలోని దుబ్బ గూడా, భీంజి గూడా, లక్ష్మ ణ్ పటేల్ గుడాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం పేదలను దోచి ఆదాని, అంబాని వంటి కోటీశ్వర్లకు లక్షల కోట్ల ఆస్తులు పంచిపెట్టారని, పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఇప్పటికీ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన కాంగ్రెస్



కేంద్రంలో అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు దీవించాలని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి ఎంపి అభ్యర్థి సుగుణను అధిక మెజారిటీతో పార్లమెంట్‌కు పంపాలని కోరారు. మండల కో అప్షన్ సభ్యుడు మాట్లాడుతూ కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, రైతులకోసం కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం ప్రజల్లో ఎప్పటికి నిలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుద్దాల శ్రీనివాస్, పేందుర్ ప్రకాష్ పొలాసా, కుంరా బుజంగరావు, పరా, సుద్దాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం/మందమర్రి :** మండల ప్రజా పరిషత్, కార్యాలయం మందమర్రిలో గురువారం మండల పరిషత్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పథకాల క్రింద చేపడుతున్న పనుల పురోగతి పై వారంతపు సమీక్షను ఎంపిడివొ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడివొ రాజేశ్వర్ మాట్లాడుతూ మండల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని, చేపట్టిన పనుల్లో నాణ్యత ఉండేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజులు పని దినం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపివొ ఎండి రజియా, ఎడిలు, మండల టిఎలు , పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మలేరియా రహిత సమాజం కోసం కృషి



**ప్రజాపక్షం/ఇచ్చోడ :** మలేరియా రహిత సమాజం కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని స్థానిక వైద్యాధికారి ఆకుదారి సాగర్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండల కేంద్రమైన ఇచ్చోడలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్గి ఉంటే మలేరియా రహిత సమాజం స్థాపించుకోవచ్చన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రజల్లో దీనిపై అవగాహన పెంపొందిస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాథోడ్ ఉత్తం సింగ్, హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాశ్, పీహెచ్ఎన్ రాజుబాయి, కళావతి, రాజ్ కిరణ్ రెడ్డి, సుభాశ్, పద్మ, సుధా, తుల సీ, ఆహ్ల్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/దండేపల్లి :** దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన షేక్ యూసుఫ్ కూతురు షేక్ అర్షియా భాను వివాహానికి తాళ్లపేట ఎంపిటిసి కంది హేమలత, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంది సతీష్ పెళ్లి కూతురు కుటుంబ సభ్యులకు 8000/ ఎనిమిది వేల రూపాయల నగదు సహాయంగా అందించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంతారావు, నాయకులు సాదిక్, సల్లూ, సోహైల్, నర్సయ్య, లచ్చన్న, సమదానీ, నజీర్, దేవయ్య, భక్తవర్ ఖాన్, యూసుఫ్ ఖాన్, జాఫర్ ఖాన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో కోరం లేని కారణంగా ఎంపిడివొ పెద్దింటి ఆల్బర్ట్ సమావేశాన్ని వాయిదా వేసినట్టు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జడ్పిటిసితో సహా ఎంపిటిసి సభ్యులెవరూ హాజరు కాలేదు. ప్రజల సమస్యలను అధికారుల ముందు ప్రస్తావించి ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల వారి చిత్తశుద్ధిని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజిమొగ్గ సుజాత, తహశీల్దార్ వెంకటేశ్వర్ రావు, ఎంపిఒ గంగసింగ్, మండల వ్యవసాయధికారి రాజుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## రంజిత్‌కు పాఠశాల యాజమాన్యం అభినందనలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల కేంద్రంలోని వేదం పాఠశాలలో చదువుతున్న ఈశ్వర్ రంజిత్ కు సర్వేల్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ స్కూల్ సంస్ధాన్ నారాయణపూర్ లో సీటు సాధించినందుకు వేదం పాఠశాల హెడ్మాస్టర్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రవీందర్ మాట్లాడుతూ వేదం పాఠశాలలో చదివి గురుకుల పరీక్షలు రాసిన విద్యార్థి కాండ్లి గ్రామానికి చెందిన బాబురావు నవనీత దంపతుల కుమారుడు ఈశ్వర్ రంజింత్ సర్వేల్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ లో సీటు సాధించినందుకు మెడల్ తో పాటు శాలువాతో ఘనంగా సత్కారం చేశారు.రంజిత్ శ్రద్ధగా చదివి మంచి ఉన్నత శిఖరానికి,ఉన్నతశ్రేణికి వెళ్లాలని అభినందనలు తెలియజేశారు అలాగే తమ వేదం పాఠశాలలో మొత్తం 37 గురుకుల సీట్లు సాధించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్,యాజమాన్యం పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ఎన్నికల నియామవళిని అమలు చేసే విధిలో భాగంగా రామగుండం కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు గురువారం నిర్వహించారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓడేడ్ నుండి గోదావరిఖని వైపు వస్తూపోతున్న పలు వాహనాలను ఆపుతూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ముత్తారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానితులను విచారణ చేపట్టిన అనంతరం వదిలిపెట్టారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్సై మధుసూదన్ రావు హెచ్చరించారు. ఈ వాహన తనిఖీల్లో పోలీస్ సిబ్బంది గోపాల్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం

**ప్రజాపక్షం/కుంటాల :** మలేరియా, మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పీ హెచ్ సీ వైద్యురాలు శృతి రెడ్డి అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం కుంటాల లో ర్యాలీ తీశారు.2030 నాటికి దేశంలో మలేరియా మహమ్మారిని పూర్తి స్థాయిలో నిర్మూలిచేందుకు అందరూ కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కిషన్ ప్రసాద్,ఏఎన్ఎం సక్కుబాయి, సుచరిత,స్టాఫ్ నర్స్ సంతోషి,ఆశా వర్కర్లు,రోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు



**ప్రజాపక్షం/కుంటాల :** పర్యావరణ పరిరక్షణకు ప్రాణ వాయువుగా నిలిచే పచ్చని చెట్లపై గొడ్డలివేటు పడుతుండడంతో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుంది.భవిష్కత్తు తరాలకు ఇబ్బందికరంగా మారనుంది.కోట్ల రూపాయలు వెచ్చించి చెట్ల పెంపకం కోసం,అడవుల పరిరక్షణకు ప్రభుత్వం ఓవైపు విస్తృతంగా ప్రచారం చేస్తుండగా అడవి అధికారుల నిర్లక్ష్యం,మామూళ్ల మత్తులో పడి అందినంత దోచుకోవడంతో చెట్లు మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది.కుంటాల మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో వేప చెట్టు నరికివేత పై జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ రంగంలోకి దిగే వరకు అటవీ అధికారలు మేలుకొనకపోవడం అనుమానాలకు తావిస్తుంది.పచ్చని అడవులకు పేరుగాంచిన కుంటల మండలం స్మగ్లర్ల గొడ్డలి వేటుకు వృక్ష సంపద అంతరించిపోతున్న అధికారుల్లో చలనం లేదని మండల వాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెట్ల నరికివేత పై బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటేనే పచ్చదనం వెల్లివిరుస్తుందని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు.

# పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/ నిర్మల్ రూరల్ :** జిపిఎఫ్ విభాగంలో ఉన్న పెండింగ్ బిల్లులను ప్రభుత్వము వెంటనే విడుదల చేయాలని,భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని పొదుపు చేసుకున్న డబ్బులు సకాలంలో అందక ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారని వాటిని ఎల్.ఓ.సి పాత విధానం ద్వారా చెల్లింపులు జరిగే విధంగా చూడాలని కోరుతూ జిపిఎఫ్ కార్యాలయ సూపరింటెండెంట్ యు.నారాయణ గారికి ఎస్టియుటిఎస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఎస్.భూమన్న యాదవ్ కోరారు.అలాగే పెండింగ్ లో ఉన్న షెడ్యూలను మే 15వ తారీఖు లోపు జిపిఎఫ్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.ఈ సందర్భంగా సారంగాపూర్ మండల అధ్యక్షులు మఠం పరమేశ్వర్,నాయకులు ఆసిఫ్ ఆలీ పాల్గొన్నారు.

## డిపిఓ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ముత్తారం మండల కేంద్ర గ్రామాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని రక్షిత మంచినీటిన సరఫరా చేసే వాటర్ ట్యాంక్ పరిశీలించి ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని మండల అధికారులకు సూచించారు. అలాగే నర్సరీ, వైకుంఠధామం, తో పాటు పంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు చేపడుతున్న చర్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డుల నిర్వాహణను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డును సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిపిఓ ఆశాలత మాట్లాడారు. ప్రతిరోజు గ్రామాల్లో చెత్త సేకరణ జరగాలని, వార్డుల వారీగా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వదలాలని చెప్పారు. డిపిఓ వెంట ఎంపీడీవో లలిత, ఎంపీఓ వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, ప్రేమలత,సంతోష్, తో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కూలీలు సమస్యలు అడిగి తెలుసుకున్న కోదండరామ్

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** మండ ల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న టిజెఎసి అధినేత ప్రొఫెసర్ కోదండరాం రానున్న పార్లమెం ట్ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ అటు దేశంలో మోదీ, రాష్ట్రం లో కెసిఆర్ సంపదను కొల్లగొట్టారని, నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు అప్పులు పెరిగి తీవ్ర ఇంబ్బంది పడుతున్నారని, సామా న్య ప్రజల జీవితాలు మెరుగుపడాలి అంటే అ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అదిలాబాద్ నియోజకవర్గంలో ఆత్రం సుగుణని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజెఎసి, కాంగ్రెస్ నేతలు సర్దార్ వినోద్ కుమార్, పత్తి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, టిజెఎసి చైర్మన్ అరెపల్లి విజయ్ కుమార్, భూమన్న యాదవ్, ఎంపిపి అనిల్, వెంకటేష్వర్ రాజు, కొట్టే శేఖర్, సాగర్ రెడ్డి, రాజు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



## సుగుణను గెలిపించడమే లక్ష్యంగా పల్లెల్లో ప్రచారం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** అదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించుకోవడమే లక్షంగా ప్రణాళిక బద్ధమైన రీతిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి పేర్కొన్నారు.నిర్మల్ జిల్లా మండలంలోని కౌట్ల(కే) గ్రామంలో తన ఎన్నికల ప్రచారానికి ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పదేళ్ల బిజెపి పాలనలో అందరికీ మోసాలు లభించాయి తప్ప ప్రయోజనం లేదని పేర్కొన్నారు.నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అన్నింటిని దశలవారీగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని చెప్పారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయిని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వినూత్నమైన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు సమన్యాయం,సమసంక్షేమంలతో ఆదుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకు సాధించిన రావుల నిత్యశ్రీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్ ముత్తవ్వ కుమరై నిత్యశ్రీ 500/491 ఎం ఈ సి మొదటి ఇంటర్మీడియట్ పరీక్షలలో స్టేట్ ర్యాంకు సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు అలాగే నిత్యశ్రీ రంగారెడ్డి హైదరాబాద్ టీఎస్ డబ్ల్యూ ఆర్ సి ఓ ఈ కళాశాల రంగారెడ్డిలో చదవడం జరిగిందని స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.నిత్యశ్రీ మరింత మెరుగైన చదువు చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని తల్లిదండ్రులు,కళాశాల ప్రిన్సిపల్ కోరడం జరిగింది.

## కోదండరామ్‌ను కలిసిన డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ జన సమితి అధినేత,ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ కోదండరాం ను డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏన్ రెడ్డి కాలనీలో ప్రొఫెసర్ కోదండరాంని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.రాష్ట్ర రాజకీయాల,జరగబోయే పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు.ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ప్రజలకు ఉద్యమానాయకుడుగా,రాష్ట్ర జెఎసి అధ్యక్షుడిగా సుపరిచితుడని అన్నారు.తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారని సబ్బండ వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి తెలంగాణ సాధనలో కీలక భూమి పోషించారని అన్నారు.ఇందులో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్,తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు కొట్టే శేఖర్ ఉన్నారు.

## గుడంబా పట్టివేత



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని దౌనెల్లి తాండలో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన గుడుంబాను పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై రజినీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం దౌనేల్లి తాండలో నాటుసార అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించి గ్రామానికి చెందిన ఆనంద్ రావు ఇంటి వద్ద నాటుసారా స్వాధీనం చేసుకొని ఆయన పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఏఎస్ఐ దేవరావు,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




**ప్రజాపక్షం/రామగిరి :** వేసవి కాలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జీ.ఎం ఆర్.జీ3 & ఏ.పి.ఏ ఎన్.సుధాకర రావు అన్నారు.ప్రతి సంవత్సరం నిర్వహించే వేసవి శిక్షణలో భాగంగా ఆర్.జీ3 & ఏ.పి.ఏ ఏరియా ఆధ్వర్యంలో 2024–25 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఈనెల 29వ తేది నుంచి 25 రోజుల పాటు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు (వాలీబాల్, ఫుట్ బాల్, ఆర్చరీ (విలువిద్య), హాకీ మొదలగు క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ ఇవ్వడం జరుతుందని, ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసుకోగలరనిజీ.ఎం ఆర్.జీ3 & ఏ.పి.ఏ ఎన్.సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి ఉన్న 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఈ నెల 28వ తేది లోపు తమ పేర్ల ను ఆర్.జీ3 ఏరియా జీ.ఎం కార్యలయం లోని పర్సనల్ విభాగం నందు నమోదు చేయించుకోవాలని అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన తబితా ఆశ్రమ పిల్లలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం లో తబితా ఆశ్రమంలో ఉన్న నిస్సహాయులైన పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఇంటర్ పరీక్షల ఫలితాల్లో విజయం సాధించిన సందర్భంగా వారిని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫలితాల్లో విజయం సాధించిన ఆశ్రమ విద్యార్థులు వి.సంధ్య 955/1000, బైపిసి, కేజిబివి, అంతర్గాం, ఎం.అర్చన 750/1000, సిఇసి, కేజిబివి, గర్రెపెల్లి, వి.మమత 648/1000, బైపిసి.సిఇసి, కేజిబివి, అంతర్గాం, ఎన్.లక్ష్మి 454/500, ఎం.పి.హెచ్.డబ్ల్యు, కేజిబివి , గర్రెపల్లి, ఎం.అనుష 413/500, సిజిటి ఒకేషనల్, మల్లాపూర్ గురుకుల, ఎన్.రేణుక 276/500, సిఇసి, కేజిబివి, గర్రెపల్లి ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు చంద్రగిరి శ్రీనాథ్ మరియు ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమల గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడితో టికెట్లు ఇప్పిస్తున్న ఉద్యోగిని



**ప్రజాపక్షం/వేములవాడ :** రాజన్న ఆలయంలో ఉద్యోగులకు భయం భక్తీ లేకుండా పోయింది. ఒక వైపు ఉన్నతాధికారులు వివిధ విభాగాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధపడుతున్న తరుణంలో ఏమాత్రం భయం లేకుండా బుకింగ్ కౌంటర్ లో తన కుమారుడితో టికెట్లు ఇప్పిస్తున్న ఉద్యోగిని వ్యవహారం. రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని గండాదీపం బుకింగ్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని తన స్థానంలో తన కుమారుని కూర్చో బెట్టి విధులు నిర్వహించడం పై ఆలయ అధికారుల పనితీరు ఎలా ఉందో తెలిసిపోతుంది. ఇప్పటికే కళ్యాణ కట్టలో ఉద్యోగం నిర్వహిస్తూ డబ్బులు వాడుకున్నట్లు అభియోగం ఎదుర్కొంటు అక్కడి నుండి గండాదీపం బుకింగ్ ట్రాన్స్ఫర్ పై వచ్చిన ఉద్యోగిని తన పనితీరు మార్చుకోకపోవడంపై అధికారుల అండదండలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా ఉద్యోగుల పనితీరులో మార్పు రాకపోతే కమిషనర్ స్థాయి అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి వివిధ విభాగాల్లో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## పేకాట స్థావరంపై దాడి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి లోనీ జ్యోతి నగర్ లోని ఒక లాడ్జ్ లో డబ్బులు పందెం గా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ మరియు సిబ్బందితో కలిసి లాడ్జి పైన రైడ్ చేయగా 07 గురు వ్యక్తులు, .2,51,130/ నగదు, 7 మొబైల్స్, 4 బైక్‌లను,01 ఫోర్ వీలర్ లను స్వాధీనం చేసుకొని పట్టుబడిన వ్యక్తులను తదుపరి విచారణ నిమిత్తం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని తెలిపారు.

## సోషల్ మీడియాలో పోస్టులపై పోలీస్‌ల నిఘా

### పోలీస్ కమీషనర్ శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ (ఐపీఎస్) తెలిపారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇతర సోషల్ మీడియా వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. ఓ వర్గాన్ని కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందంటున్నారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. 24X7 నిరంతరం సోషల్ మీడియా పోస్ట్ లపై నిరంతరం నిఘా ఉంటుంది. కొందరు ఐపీ అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిని వదలి పెట్టం అని సిపి గారు హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకరమైన, చట్టవిరుద్ధమైన పోస్టులు పెట్టేవారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం2000 ప్రకారం చర్యలు తప్పవని సిపి గారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇన్స్పెక్టర్ ముత్తి లింగయ్య , ఎస్ఐ రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకా కుటుంబం పెద్దపెల్లి ప్రాంతానికి చేసింది శూన్యం

### బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** 45 సంవత్సరాలుగా స్థానికేతరుడైన కాక గడ్డం వెంకటస్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంట్ లో రాజకీయ దోపిడి చేసి ఇక్కడ ప్రజలను మోసం చేస్తున్నారని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో వాళ్లు చేసిన అభివృద్ధి శూన్యమని పెద్దపెల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు నామినేషన్ వేసిన సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు అధికారం లో ఉండి పెద్దపల్లి పార్లమెంట్లో ఒక మైనింగ్ కాలేజీ తీసుకురాలేదని ,ఒక నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయలేదని అన్నారు. నన్ను ఎంపీగా గెలిపిస్తే రానున్న రోజుల్లో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో తప్పకుండా ఒక నవోదయ విద్యాలయం ,కేంద్రీయ విద్యాలయం ,మైనింగ్ కళాశాల తో పాటు పారిశ్రామిక రంగంగా మరింత అభివృద్ధి చేస్తానని తప్పకుండా నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ నుండి జెండా చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి భారీ జన సందోహం మధ్య నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, పెద్దపెల్లి అసెంబ్లీ ఇన్చార్జ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి ,బీజేపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , పాల్గొన్నారు.

## కమిషనర్ పర్యటనతో కదిలిన అధికార యంత్రాంగం

### రాజన్న కోడెల సంరక్షణకు ముమ్మర చర్యలు

**ప్రజాపక్షం/వేములవాడ :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయ దర్శనంతో పాటుగా రాజన్న కోడెల, గోవుల సంరక్షణ ధ్యేయంతో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా పర్యటించిన సంగతి తెల్సిందే. అయితే కమిషనర్ స్థాయి అధికారి రాజన్న కోడెల సంరక్షణపై, గోసముద్రలు జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి పర్యటించిన దాఖలాలు లేకపోవడంతో అధికా యంత్రాంగం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రాజన్న కోడెల, గోవుల పరిస్థితి దయనీయంగా మారింది మూగజీవాలు ఆకలితో అలమటిస్తూ, నిర్లక్ష్యం నీడలో అనారోగ్యం పాలవుతూ, బక్కచిక్కిపోయిన పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నాయి. స్వామివారి దర్శనం అనంతరం కోడెలు, గోవులు ఉన్న స్థలాన్ని, కమిషనర్ ఆకస్మికముగా సందర్శించడంతో వాటి పరిస్థితిని చూసిన కమిషనర్ కళ్ల ముందు కనిపిస్తున్న మూగజీవాల జీవన్మరణ పోరాటాన్ని, వాటి దుస్థితిని చూసిన కమిషనర్ హనుమంతరావు ఆలయ ఇంచార్జి ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ శ్రీనివాస్ మరియు అక్కడ పని చేస్తున్న ఉద్యోగులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలోపు తీరు మార్చుకుని, రాజన్న కోడెలు, గోవుల సంరక్షణ కు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి, వాటిని సంరక్షణ చేయకుంటే, రాజన్న ఆగ్రహంకు గురి కాక తప్పదని హెచ్చరించారు. వాటికి నీడను, త్రాగునీటిని, సరైన పోషకాహారం పచ్చిగడ్డి, పల్లి పిండి లాంటి వాటిని అందించి ఆదుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే అందరినీ సస్పెండ్ చేసి, పని చేయగలవారిని తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో, ఆలయ అధికార యంత్రాంగంలో వణుకుపుట్టి, రాజన్న కోడెలు, ఆవుల సంరక్షణ కై పరుగులు పెడుతున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ హనుమంతరావు ప్రిన్సిపల్ సెక్రటరీశ శైలజారామయ్యర్ కు నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయమే పశువైద్య, పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ మంజువాణి స్వయంగా వేములవాడ కు చేరుకుని, అక్కడి పరిస్థితిని పరిశీలించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, సంబంధిత పశుసంవర్ధక వైద్య బృందం, దేవాదాయ శాఖ ఉన్నతాధికారిణి జ్యోతి, ఆలయ ఈఓ కృష్ణప్రసాద్ తో పాటు యంత్రాంగం పశువైద్య, పశుసంవర్ధకశాఖ రాష్ట్ర డైరెక్టర్ మంజువాణి ఆధ్వర్యంలో కోడెలు, గోశాలకు చేరుకుని, అవసరమైన చర్యల్లో మునిగిపోయారు. వాటికి అవసరమైన వైద్యం, ఆహారం, సౌకర్యాలు అందించేందుకుగాను అన్ని చర్యల్లో నిమగ్నమయ్యారు.మొత్తానికి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ పర్యటనతో రాజన్న కోడెలు,గోవుల సంరక్షణపై కమిషనర్ చూపించిన శ్రద్ధ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవినీతి ఉద్యోగులపై దృష్టి సారించి ఆలయ ప్రతిష్టను పెంచే విధంగా చర్యలు తీసుకుంటారని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అధికారయంత్రాంగంలో కదలిక రావడంపట్ల రాజన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## జిల్లాకు చేరుకున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావీష్ గుప్తా



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సమీకృత జిల్లా కలెక్టరేట్ కు గురువారం విచ్చేసిన పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాకు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో స్వీకరిస్తున్న నామినేషన్ ల ప్రక్రియను పరిశీలించారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఇతరులకు ఎన్నికల సంబంధించిన అంశాలపై సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాను ఎన్.టి.పి.సి. లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ హాల్ 2 నందు అన్ని పని దినాలలో ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని, అదేవిధంగా 9652277194 ఫోన్ నెంబర్ నందు సాధారణ పరిశీలకులను సంప్రదించవచ్చని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**ప్రజాపక్షం /ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం రైతులతో అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడి రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. వారి వెంట తాసిల్దార్ సుమన్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ప్రసాద్ గౌడ్, తోపాటు తదితరులు ఉన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా



**ప్రజాపక్షం/ముత్తారం :** ఖమ్మం నుండి ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఓ శుభ కార్యానికి వస్తున్న కారు మరో కారును తప్పించ బోయి అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలో బోల్తా పడింది. ఈఘటన గురువారం చోటు చేసుకుంది. ఖమ్మం నుండి ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ వైపు వెళ్తున్న టీఎస్ 29ఎ 2228 నెంబర్ గల కారు మండలంలోని పారుపల్లి బస్టాండ్ సమీపంలో రోడ్డు నుంచి వస్తున్న మరో కారును తప్పించబోయిన సడన్ బ్రేక్ వేయడంతో కారు ముదంటి టైర్ పగిలి బోల్తా కొట్టి పక్కనే ఉన్న పంట పొలంలోని కాలువ బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ పెద్ద గాయాలు కాలేదు. జెసిబి సహాయంతో కారును కాలువ నుంచి బయటకు తీశారు.

## గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల విజయోత్సవం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** ఇంటర్మీడియట్ 2024, ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల (పెద్దపల్లి) విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలను సాధించిన సందర్భంగా కళాశాలలో విజయోత్సవం నిర్వహించారు. ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని కీసర స్పందన బైపిసి విభాగంలో రాష్ట్రస్థాయి మార్కులతో(435/440) ప్రతిభను చాటింది మరియు మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో బొద్దుల అజయ్ (457/470) , బైరి హృిద్య (453/470) మరియు సిఈసి విభాగంలో ఆయేషా అల్మాస్ (439/500) మరియు ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో రాహుల్ రావు (967/1000) మరియు బైపిసి విభాగంలో ఈద లక్ష్మి ప్రసన్న (938/1000) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

## నాటు సారాయి పట్టివేత



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా మద్యపాన, ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామలలోని అనుమానిత ప్రదేశాలు, వాహనాలు తనిఖీ చేయగా, బుద్దేష్‌పల్లి గ్రామానికి చెందిన బత్తిని చిన్న రాజయ్య సుమారు 5లీటర్ల నాటు సారాయిని తన ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తుండగా అక్షయ్‌పల్లి గ్రామం వద్ద పట్టుకుని, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ మహేందర్ సింగ్ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ జె. గంగాధర్, డి. శివశంకర్, ఎం. దుర్గాప్రసాద్, జలపతి పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ప్రపంచ మలేరియ దినోత్సవను పురస్కరించుకొని మున్సిపల్ శాఖ , వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవంగా ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించి ఇంటి లోపల గల కూలర్లు ఇతర పాత ఇనుప వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులలో నీరు నిలవడం ఉన్నట్లయితే వాటిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఐలాపూర్, డాక్టర్ సమీనా, తబస్సుమ్, మెడికల్ ఆఫీసర్ అల్లమయ్య గుట్ట డాక్టర్ అనిల్, హెల్త్ ఇన్స్‌ఫెక్టార్ జక్కాని ధనుంజయ్, సానిటరీ ఇన్స్‌ఫెక్టార్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, హరి, మాజిద్, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా పై ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా. బి. హరీష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ ఉండకుండా చూడాలని నీరు నిలువ ఉన్నట్లయితే దానిపై లార్వా దోమలు వృద్ధి చెంది మనుషులకు కొట్టడం ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో వి. విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ ప్రసాద్, ఎంపిహెచ్ఈవో కృపాకర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, పిహెచ్ఎస్ హేమలత, ఎంపిహెచ్ ఎస్.ఉష, ఎంపిహెచ్ ఎన్. సుశీల, ల్యాబ్ టెక్నిషియన్ నరేష్, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మణ్, రఫీ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ గడువు

### చివరి రోజు 16 మంది అభ్యర్థుల నామినేషన్లు

### మొత్తంగా 52 మంది నామినేషన్లు దాఖలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గడువు ముగిసింది. గురువారం 3 గంటలు ముగిసేసరికి 16 మంది అభ్యర్థులు 32 నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికి నుంచి గురువారం వరకు 52 మంది అభ్యర్థులు 94 నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం ఒక్క రోజే 16 మంది నామినేషన్లు వేశారు. శుక్రవారం నామినేషన్లు పరిశీలించనున్నారు. గురువారం కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంగ్రనళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అభ్యర్థులంతా బి ఫామ్‌లతో నామినేషన్లు దాఖలు చేసి ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఎండను సైతం లెక్క చేయడం లేదు. మే 13న పోలింగ్ జరగనున్న క్రమంలో రానున్న 17 రోజుల్లో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన తేజస్




**ప్రజాపక్షం/కొత్తపలి :** ఇంటర్ ఫలితాల్లో కొత్తపల్లి పట్టణంలోని తేజస్ జూనియర్, డిఫెన్స్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కరెస్పాండెంట్ సతీష్‌రావు తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపిసిలో తమ కళాశాలకు చెందిన కె.మారుతి, ఎం.రాజేష్ (466), ఎం.దేవేందర్ (465), ఎం.మల్లిఖార్జున్ 464, ఎం. సంజయ్ 461, ఎం.సాయి ప్రణయ్ 460, ఆర్.తరుణ్ 438, బైపిసిలో ఎం.సన్నీ 435, జి.రాజశేఖర్ 431, సీఈసిలో ఎం.మనోజ్ కుమార్ 469, సెకండియర్ ఎంపిసిలో టి.గణేష్ 983, యు.హరీష్ 981, సీఈసిలో కె.అభిషేక్ 902 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చంద్ర రథోత్సవం





**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన చంద్ర రథోత్సవం కన్నుల పండువగా ప్రారంభమయ్యింది. బుధవారం రాత్రి ప్రారంభమైన చంద్ర రథోత్సవం గురువారం సాయంత్రం వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన ఉత్సవమూర్తులను ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ తీసుకొచ్చి రథంలో ఆశీనులను చేశారు. రథం వద్ద ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శన అవకాశమిచ్చారు. బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన చంద్రరథోత్సవం (పెద్ద రథం) వైభవంగా ముగిసింది. కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య రథాన్ని తాళ్లతో లాగుతూ ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు , అధికారులు , దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్‌మెంట్ 40 శాతం పైగా ఇవ్వాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేష్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో చర్చించిన పెన్షనర్ల ప్రయోజన విషయాలను అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ సంఘ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 40 శాతం పైగా ఫిట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వంకు సిఫార్సు చేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్య వైద్యం వంటి అత్యవసర ఖర్చులను దృష్టిలో ఉంచుకొని ఫెండింగ్‌లో ఉన్న డిఎలు సిఫార్సు చేయాలని అన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో టీ ఉద్యోగుల జేఏసి ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖలకు ప్రభుత్వం భవనాలు నిర్మించి ఇవ్వాలని పీఆర్‌సి కమిషనర్ శివశంకర్ సానకూలంగా స్పందించినట్లు వివరంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు పిసి హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్‌రావు, ఎండీ యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుపి. అశోక్‌రావు, సత్యనారాయణ, మహిళ కార్యదర్శిలు కరుణ, విజయ, లక్ష్మి, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్‌మోహన్, ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్, మల్యాల్ అధ్యక్షులు ఎండీ యాకుబ్ వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు)లో చదువుతున్న గుడిసె జశ్వంత్ కుమార్(బైపిసి) 426/440 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచాడు. అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి జశ్వంత్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. అలాగే తల్లిదండ్రులు గుడిసె అనిత పవన్ కుమార్, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## వెలిచాల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ నాయకులు దొమ్మాట నర్సయ్య,సద్దిలక్ష్మారెడ్డి,బండారి బాల్‌రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజెందర్‌నే మెజారిటీతో గెలిపించాని కోరారు,గురువారం విలేకరులతో మాట్లాడారు.కార్యక్రమంలో షేక్‌గౌస్, మర్రిశ్రీనివాస్, రాజునాయక్, కిషన్, దేవెందర్, గంట అంజనేయులు, బీపేట రాజ్‌కుమార్, వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.

## ఉపాధిహామీ పనుల పరిశీలన



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని హరిదాస్‌నగర్,రాగట్లపల్లి,గ్రామలలో ఊటకుంట పుడికతీత,బీడుపట్టిన భూములను పరిశీలించారు. గురువారం అభివృద్ధి పనులను డీఆర్‌డీవో ఎపీవో శేషద్రి పరిశీలించారు. ఉపాధి హామి పనుల వలన భూగర్భ జలాలు పెరగడానికి అవకాశం ఉంటుందని ,నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్యం,ఎంపీవో వజీర్ అహ్మద్ వెంట ఉన్నారు.

## లారీ డ్రైవర్లపై రైస్‌మిల్ యజమాని తీరు సరికాదు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని సాతారం గ్రామంలోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ యజమాని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తున్న లారీ డ్రైవర్లపై వ్యవహరిస్తున్న తీరుపై లారీ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు ధాన్యాన్ని లారీలో తీసుకెళ్తే తమ సొంత లారీలను ముందుగా అన్‌లోడింగ్ చేస్తూ తమ వాహనాలను రోజుల తరబడి నిలిపివేయడంతో తిండి తిప్పలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇది ఏంటని లారీ డ్రైవర్లు సదరు యజమానిని ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ బెదిరింపులకు గురిచేస్తున్నాడని, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేని ఎడల లారీ డ్రైవర్ల యూనియన్‌లో చర్చించి నిరసనకు దిగుతామని అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. కాగా సదరు యజమాని తీరుపై లారీ డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేసిన విడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

## ఆత్రం సక్కును గెలిపించుకుందాం

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించుకుందాం అని దిలావర్ పూర్ మండలంలోని మైనార్టీ నాయకులు షేక్ హుస్సేన్,అఫ్సర్ అన్నారు.గురువారం రోజు దిలావర్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాన్నా ప్రారంభించి సక్కును ఘరంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.